విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

అసమానతలను రూపుమాపిన జ్యోతిబాపూలే

జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి

విశాలాంధ్ర-ఏలూరు: సమాజంలో అసమానతలు రూపుమాపి, సమానత్వాన్ని పెంపొందించిని గొప్ప సాంఘిక సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197 వ జయంతిని స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి జ్యోతిని వెలిగించి ప్రారంభించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లావణ్య వేణి మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్ష రూపుమాపి, మహిళల విద్య కోసం పోరాటం చేసిన గొప్ప సామాజిక విప్లవవాది జ్యోతిబా పూలే అన్నారు. శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి మాట్లాడుతూ స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం గురించి మహాత్మా జ్యోతిబా పూలే ఎంతో కృషి చేశారన్నారు.శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ అణగారిన ప్రజల అభివృద్ధిని మహాత్మా జ్యోతిబా పూలే కాంక్షించారన్నారు. మహిళల అక్షరాస్యత, విద్యాభివృద్ధికి మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే కృషి చేశారన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు నేతల అజేయ్ బాబు, వివిధ సంఘాల నాయకులు మెండెం సంతోష్ కుమార్, వీరన్న, దేవరకొండ వెంకటేశ్వర్లు, చిలకపల్లి కల్లయ్య, ప్రభృతులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఏ.వి.ఎన్.ఎస్. మూర్తి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపిఓ జివికె మల్లిఖార్జునరావు, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, మెప్మా పిడి ఇమ్మానియేల్, బి.సి. కార్పోరేషన్ ఇడి పుష్పలత, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూధన రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. సత్యనారాయణ, ప్రభృతులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పెదపాడు: పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు.గడప గడపకు మన ప్రభుత్వం", జగనన్నే మా నమ్మకం కార్యక్రమం మంగళవారం కొక్కిరపాడులోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయన్నారు. అర్హత ఉండి పథకాలు అందని వారు ఉంటే, వారి వివరాలు సేకరించి పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డియ్య,ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర -నూజివీడు టౌన్ : ఈ నెల 14 వ తేదీన"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా నూజివీడు నియోజకవర్గానికి విచ్చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పాల్గొనే సభా ప్రాంగణాల్ని ఏలూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) తో నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కలిసి మంగళవారం సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకట రెడ్డి, నూజివీడు మండల పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, నూజివీడు మండల క్లస్టర్ ఇన్‌చార్జి యనమదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-ఏలూరు: కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మంగళవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రైతులతో కలిసి జయమంగళ వెంకట రమణ వినతిపత్రాన్ని సమర్పించారు. కొల్లేరు సరస్సు ఏరియా లో ప్రభుత్వం స్వాధీనపరచుకున్న జిరాయితీ భూములకు, షరతు పట్టా భూములకు నష్టపరిహారం చెల్లించాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మించాలని కోరారు. 5-10-1999 నోటిఫికేషన్ విడుదల అయ్యేనాటికి ఉన్న రహదారులకు తగినన్ని మార్గములు ఏర్పాటుచేసి, అన్ని ప్రధాన జనావాసాలను కలుపుతూ ఉన్న రోడ్ల నిర్వహణ, కాలువలు, డ్రైన్ల నిర్వహణపై సంబంధించి ఆయా శాఖల అధికారులకు సూచనలు జరీ చేయాలని కోరారు.

ఆదివాసీ మహాగర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంను వ్యతిరేకిస్తూ గిరిజన సంఘాలు చేపట్టిన ఆదివాసి మహాగర్జన భారీ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు.వేలేరుపాడు హైస్కూల్ ఆవరణలో గురువారం ఆదివాసి జేఏసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్మల రమేష్ మాట్లాడుతూ బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ మార్చి 24న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. గిరిజనులకు ప్రభుత్వం అన్యాయం చేయాలని చూస్తే తగిన గుణపాఠం ఎదుర్కోక తప్పదన్నారు. ఈనెల 13న స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించే మహాగర్జన భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో గిరిజన పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కారం దారయ్య, మడివి దుర్గారావు, ఊకే ముత్యాలరావు, సోడే సీతారామయ్య, మిరియాల శ్రీను, మడకం ఏసుబాబు, సోడే మోహన్, పిట్ట వీరయ్య, కారం బొజ్జి తదితరులు పాల్గొన్నారు .

పంటకాలువలో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర - కామవరపుకోట : పంట కాలువలో స్నానానికి దిగి స్వర్ణ శ్రీనివాసరావు (15) అనే యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. తడికలపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామవరపు కోట మండలం రావికంపాడు పంచాయతీ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు పంటకాలువలో స్నానానికి దిగారు. స్వర్ణ శ్రీనివాసరావు లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో జారి మృతి చెందాడు. రెడ్డిగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. శ్రీనివాసరావు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని జంగారెడ్డి గూడెంప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తడికలపూడి ఎస్సై కే వెంకన్న తెలిపారు.

సమసమాజ నిర్మాణానికి పూలే కృషి ఎనలేనిది

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-భీమవరం: స్వేచ్ఛ, సమానత్వం, ఐకమత్యంతో కూడిన సమసమాజ నిర్మాణానికి జీవితాన్ని ధారబోసిన భారత దేశ తొలి సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. మంగళవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధర ణకు జ్యోతిరావు పూలే సాగించిన కృషి వెలకట్టలేనిదన్నారు. అతి చిన్న వయసులోనే భర్తలు కోల్పోయి సమాజంలో ఛీత్కారాలకు, వెలివేతకు గురైన వితంతువులకు ఆశ్రయం కల్పించిన గొప్ప మానవతామూర్తి జ్యోతిరావు పూలే అన్నారు విద్యావంతులు కావడం ద్వారానే మహిళలు వివక్షత, అణచివేతను అధిగమించగలరని ప్రగాఢ విశ్వాసంతో మహిళా విద్యకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, దోపిడీ అంతానికి కుల, మతాలకతీతంగా సమానత్వ సాధనకు కృషి చేసిన గొప్ప సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు.ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. పుష్పకుమారి మాట్లాడుతూ నాటి సమాజం సంప్రదాయం, కట్టుబాట్లు పేరుతో మహిళలు పట్ల అమానుషంగా ప్రవర్తించడాన్ని వ్యతిరేకిస్తూ స్త్రీ అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వ సాధన, మహిళోద్ధర ణకు జ్యోతిరావు పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, జిల్లా ప్రజానాట్యమండలి నాయకులు ఖాన్ భాషా, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాస్,పాలా త్రిమూర్తులు తదితరులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదాం

సీపీఐ, సీపీఎం పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - ఏలూరు : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలని సీపీఐ, సీపీఎం డిమాండ్ చేశాయి. మంగళవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ప్రచార బేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను సాగనంపడం కోసం ఈ నెల 14 నుండి 30వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పాదయాత్రలు ప్రారంభిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియంతృత్వ విధానాలతో ప్రశ్నించే గొంతుకలు, పక్షాలపై ఉక్కు పాదం మోపుతుందని విమర్శించారు. విభజన హామీలైన రాజధాని సంగతి పూర్తిగా విస్మరించిందని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. నిర్వాసితుల సమస్య అటకెక్కించా రన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతోందన్నారు. ముఖ్యమంత్రి జగన్ తన కేసులకు భయపడి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయలేని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి అరటకట్ల రవి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోల వరం ప్రాజెక్ట్ సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లలో కేంద్ర ప్రభుత్వం కోతలు విధించి తీరని అన్యాయం చేస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా సిపిఐ, సిపిఎం ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు పట్టణ ప్రాంతాలలో పాదయాత్రలు, పల్లెలలో ఆటో యాత్రలు నిర్వహిస్తామని సిపిఐ, సిపిఎం శ్రేణులు ఈ ప్రచార భేరి యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, మహిళా సమాఖ్య జిల్లా కోశాధికారి మావూరి విజయ,జి. స్వాతి, సిపిఎం నగర కార్యదర్శి పల్లెం కిషోర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, మానుకొండ జీవరత్నం, పి. చంటి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు కాదు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ప్రజా సమస్యలపై పోరాడే వామపక్షాలను అరెస్టులతో కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావుతో పాటు అల్లం రాము, దాస్యం రాము, రావూరి బాబి, తాడికొండ గంగ భవానీలను పోలీసులు అదుపులోకి తీసుకుని గృహనిర్బంధానికి గురి చేయడం పట్ల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పోలీస్ శాఖ నేరాలను నియంత్రించి శాంతి భద్రతలను కాపాడాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నాయకులను గృహనిర్బంధాలకు గురి చేయడం సరికాదన్నారు. ఈ నెల 14 నుంచి 30 వరకు ఉభయ కమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే వరకు పాదయాత్రలు, నిరసనలు చేస్తామన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - లింగపాలెం : ఉపాధి పథకంలో కూలీలకు అప్పగించిన పనులను నాణ్యతగా ఎక్కువ కూలి పడేలా పనులు చేయాలని డ్వామా పీడీ రాము తెలిపారు. లింగపాలెం మండలంలో మంగళవారం ఈయన పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. లింగపాలెం మండలానికి ఈ ఏడాది 72 వర్కులు మంజూరయ్యాయని, వీటికి రూ. 2.76 కోట్లు నిధులు మంజూరయ్యాయని, 99 వేల 350 పనిదినాలు మంజూరు చేసినట్టు పీడీ తెలిపారు. ఈయన ఎపిఓ వరలక్ష్మితో కలిసి మఠంగూడెంలో చేస్తున్న ఫీడర్ ఛానల్ పనులను పరిశీలించారు. మంచి పని చేస్తున్నారని ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సహాయకుడు డేవిడ్‌ని అభినందించారు. పనులకు కూలీలు ముందుగా వచ్చి నాణ్యతగా పనిచేయాలన్నారు. ఉపాధి కూలీలకు ఇబ్బంది కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మండలంలో పనులు వేగంగా ప్రారంభించే చర్యలు తీసుకోవాలని ఎపిఓని ఆదేశించారు.

ఎండ దడతో అల్లాడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - లింగపాలెం : ఎండ దడతో లింగపాలెం మండల ప్రజలు అల్లాడుతున్నారు. రెండు రోజుల నుంచి ఎండ తీవ్రత లింగపాలెం మండలంలో పెరిగింది. ఉదయం నుంచే ఎండ మొదలై సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. వేడి గాలులకు వృద్ధులు, పిల్లలు, అనారోగ్యం బారిన పడిన వారు తట్టుకోలేకపోతున్నారు. ఇళ్ళ నుంచి బయటకు వెళ్ళేందుకు జంకుతున్నారు. కూలీలు పనులు చేయలేక మధ్యలోనే వెనుతిరుగుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే ముందు ముందు ఇంకా ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - లింగపాలెం : గడపగడప కార్యక్రమాన్ని అన్నపనేనివారిగూడెంలో ఎమ్మెల్యే ఎలీజా రెండు రోజులు నిర్వహించారు. ఈ పంచాయతీలో పర్యటించిన ఈయన ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ఎలా అందుతున్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీంద్ర, మండలం లోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

13న జిల్లా సమీక్షా కమిటీ సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా సమీక్షా కమిటీ సమావేశం ఈ నెల 13వ తేదీ జరగనుంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షతన ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం గం.11లకు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరగనున్న ఈ సమావేశంలో పేదలందరికి ఇళ్లు, ఉపాధిహామీ - ప్రాధాన్యత భవనాలు, నాడు-నేడు, తదితర అంశాలపై సమీక్షిస్తారు.

చేతనైతే ప్రజా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - నరసాపురం : రాష్ట్ర ప్రభుత్వానికి చేతనైతే ప్రజా సమస్యలు పరిష్కరించి అభివృద్ధి జరిగే విధంగా పాలన కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు సూచించారు. దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా అరెస్టుతో గృహనిర్బంధానికి గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో దళితులు, మైనారిటీలు, మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి తన రాయలసీమ ఫ్యాక్షనిస్టు ధోరణి వదిలి ప్రజా రంజక పాలన చేయాలని హితవు పలికారు. అరెస్టులు గృహనిర్బంధాలతో ప్రతిపక్షాల ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు.

ప్రచార జాతాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తణుకు: నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక , కార్పొరేట్ అనుకూల వైఖరి పై సీపీఐ, సీపీఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ నెల 14 నుండి 30 వ తేదీ వరకు తణుకులో జరిగే ప్రచార జాతా ను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం తణుకులో వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి పి వి ప్రతాప్ అధ్యక్షతన సీపీఐ, సీపీఎం పార్టీల ఉమ్మడి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దీనిపై ప్రతీ వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి వి ప్రతాప్ మాట్లాడుతూ రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను నరేంద్ర మోదీ ప్రభుత్వం కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలపై తణుకులో ఈ నెల 14 న జరిగే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఈ జాతాను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నామన వేంకటేశ్వరరావు, టి అప్పలస్వామి, బొద్దాని కృష్ణ కిషోర్ , గుబ్బల వెంకటేశ్వరరావు, బండి సత్యనారయణ, సిపిఎం నాయకులు గార రంగారావు ,పి దక్షిణా మూర్తి , వై టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర యూనిట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ఫిష్ ఆంధ్ర యూనిట్లు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టరు కార్యాలయంలోని కలెక్టరు ఛాంబర్‌లో జిల్లా కలెక్టరు ఫిష్ ఆంధ్ర అవుట్ల ఏర్పాటుపై సమీక్షించారు. ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు రుణాలను త్వరిత గతిన మంజూరు చేయాలన్నారు. ఫిష్ ఔట్లెట్స్ ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయిలో గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఒక్కొక్కటి లక్ష రూపాయల విలువగల 245 ఫిష్ ఔట్ లెట్స్‌లో 190 గ్రౌండింగ్ కు సిద్ధంగా ఉన్నా యన్నారు. రూ 10 లక్షల విలువైన యూనిట్లు16 గుర్తించారని,రూ. 20 లక్షల యూనిట్లు 4 గుర్తించారని వీటిని త్వరితగతిన ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి. వేణుగోపాల్, ఇన్‌చార్జి జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ కె.మురళీ కృష్ణ , హార్టికల్చర్ ఏడిఏ దుర్గేష్, మత్స్య శాఖ ఏడిలు రాజ్ కుమార్, ఆనందరావు, ఎఫ్డిఓలు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించడం భారం కాదు బాధ్యత

విశాలాంధ్ర-భీమవరం: ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించడం భారంగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలని భీమవరం 1వ పట్టణ ఎస్ఐ బి మోహన్ రావు ద్విచక్ర వాహనదారులకు సూచించారు. భీమవరం ఉండి రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ద్విచక్ర వాహన చోదకులకు మంగళవారం హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహనరావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వలన ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకొని వారి కుటుంబాలను రోడ్లపై పడుతున్నాయని అయినప్పటికీ ద్విచక్ర వాహనదారులకు ఎందుకు బాధ్యతగా వ్యవహరించడం లేదని ప్రశ్నించారు. హెల్మెట్ ధరించకపోవడం ఫ్యాషన్ కాదని ప్రాణానికి ముప్పని సూచించారు. ఇప్పటికైనా ద్విచక్ర వాహన చోదకులు వారి కుటుంబాల కోసమైనా హెల్మెట్ను ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.

నవతరానికి వైతాళికుడు.. జ్యోతిబా పూలే

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే జాతికి చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. మహాత్మా పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, వారి ఆశయాలను సాధించడమే వారికి నిజమైన ఘన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి సిఇఓ రవికుమార్, డిపిఓ జివికె మల్లిఖార్జునరావు, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, మెప్మా పిడి ఇమ్మానియేల్, మున్సిపల్ కమిషనరు ఎస్. వెంకటకృష్ణ, బి.సి. కార్పోరేషన్ ఈడీ పుష్పలత, పలువురు బి.సి.సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జ్యోతిబాపూలే

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: మహాత్మా జ్యోతిభాపూలే జాతికి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. మహాత్మా జ్యోతిభాపూలే 197 వ జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిభా పూలే గొప్ప మహనీయుడని ఆమె కొనియాడారు. ఇన్‌చార్జి జిల్లా జాయింటు కలెక్టరు నరసాపురం సబ్ కలెక్టరు ఎం. సూర్య తేజ మాట్లాడుతూ అప్పటి సామాజిక రాజకీయ పరిస్థితుల్లో తన భార్యను విద్యను అభ్యసించి దేశంలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. డిఆర్‌వో కె. కృష్ణవేణి మాట్లాడుతూ పూలే బాల్యవివాహాలను నిషేధించి కులాంతర వివాహాలను వితంతు పనర్వివాహాలను ప్రోత్సహించారని అన్నారు. ఈ కార్యక్ర మంలో భీమవరం ఆర్ డి ఓ దాసి రాజు, జిల్లా బిసి సంక్షేమాధికారి గణపతి రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు, వివిధ బిసి సంఘాల నాయకులు, సభ్యులు ,బిసి సంక్షేమ శాఖా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిబాపూలే

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: అణగారిన వర్గాల కోసం కృషిచేసిన జ్యోతిబాపూలే చిరస్మరణీయుడని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ దగ్గర గల ఆయన విగ్రహానికి దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాటికొండ వాసు పూలమాల వేసారు. ఈ సందర్భంగా కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతిబాపూలే కృషి చేశారని కొనియాడారు. టి. వాసు మాట్లాడుతూ పూలే జీవితం అణగారిన, బలహీన వర్గాల కోసం పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సురగాల రాంబాబు,దేపల్లి సుబ్బారావు, అల్లం మంగరావు, ఉందుర్తి వెంకటేష, ముత్యాల నరేష్, తణుకుల రాజు, మిరియాల సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూపులతో అలజడులు సృష్టిస్తే చర్యలు తప్పవు

నియోజకవర్గ తెలుగుదేశంలో గ్రూపులకు అధిష్ఠానం హెచ్చరిక

విశాలాంధ్ర-నూజివీడు : ఆశావహులు ఎందరున్నా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి నాయకుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అని గ్రూపులతో అలజడి సృష్టిస్తే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ అగ్ర నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నెల 14వ తేదీన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నూజివీడు పర్యటనను పురస్కరించుకుని ఏర్పాట్ల పరిశీలనకు మంగళవారం తెలుగుదేశం నాయకులు ,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ యంపి మాగంటి వెంకటేశ్వరరావు,ఏలూరు జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు,ఎమ్ఎల్‌సి సత్యనారాయణరాజు తదితరులు నూజివీడు చేరుకుని ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు నూజివీడు తెలుగుదేశంలో వున్న గ్రూపులను ,టిక్కెట్ ఆశావహులను ఓ తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు,మరో తెలుగుదేశం నాయకుడు పర్వతనేని గంగాధరరావులను చేతులు కలిపి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన విలేఖరుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆశవహులు ఎందరున్నా నాయకుడు ముద్దరబోయిన అని ఇక్కడ గ్రూపులతో పార్టీని,కార్యకర్తలను ఇబ్బందులు పెడితే సహించేది లేదన్నారు. 14వ తేదీ హనుమాన్‌జంక్షన్ నుండి నూజివీడుకు రోడ్‌షో వుంటుందని,ఐదారు నియోజకవర్గాల నుండి ప్రజలను సమీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు,పలువురు సర్పంచ్‌లు,పార్టీ అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-టీ నరసాపురం : ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నారని పోలవరం శాసనసభ్యుడు తెల్లం బాలరాజు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైఎస్ ఆర్ ఆసరా 3వ విడత చెక్కులను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్రంలో పరిపాలన సాగుతోందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం మండలంలో 1194 సంఘాలలో 11940 మంది లబ్ధిదారులకు 10,79,13,408 రూపాయిలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు,ఎంపీపీ డి లక్ష్మి,వైస్ ఎంపీపీ బుర్లా దివ్య భారతి, వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య,కాల్నీడి సుబ్బారావు, దాసరి రాంబాబు, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,వివిధ శాఖలకు చెందిన అధికారులు,పలువురు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తా : జయమంగళ

విశాలాంధ్ర -కైకలూరు : కొల్లేరు ప్రజలు, రైతుల సమస్యలను శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మంగళవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరారు. స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రైతులతో కలిసి జయమంగళ వెంకట రమణ వినతిపత్రాన్ని సమర్పించారు. కొల్లేరు సరస్సు ఏరియాలో ప్రభుత్వం స్వాధీనపరచుకున్న జిరాయితీ భూములకు, షరతు పట్టా భూములకు నష్టపరిహారం చెల్లించాలని, కొల్లేరు సరస్సు ప్రాంతంలోని ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇళ్ళు నిర్మించాలని కోరారు. కైకలూరు,మండవల్లి మండలాల్లో కొల్లేరు అభయారణ్యం విస్తీర్ణంలో అధికంగా మార్కింగ్ చేసిన భూమిలో రైతుల భూములను రైతులకు అప్పగించాలని, మిగిలిన భూమిని భూమిలేని నిరుపేదలకు అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను సాధించడానికి ప్రజలంతా ముందుకు రావాలని చింతలపూడి ఎమ్మెల్యే వి ఆర్. ఎలీజా పిలుపునిచ్చారు.మహాత్మ జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలు స్థానిక చింతలపూడి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో పట్టణ వైసీపీ అధ్యక్షులు పి.పి.ఎన్.చంద్రరావు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలీజా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఏలూరు రోడ్డు లోని ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజా మీడియాతో మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న అసమానతలు,దురాచారాలను ఉద్యమాల ద్వారా పోరాడి సాధించిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, వైసీపీ సీనియర్ నాయకులు, పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో: దళిత బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం 180 సంవత్సరాల క్రితమే మహాత్మ జ్యోతిరావు పూలే పోరాటాలు కొనసాగించారని పూలేను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. స్థానిక అశోక్ నగర్‌లో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వెలగల దుర్గారావు ఆధ్వర్యంలో 196 వ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ కుల వృత్తుల వారికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలను అందజేయాలని, ప్రత్యేక కార్పొరేషన్ నిధులతో బలహీన వర్గాల ప్రజలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని తెలిపారు. వెలగల దుర్గారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చట్టసభలలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని బీసీల హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాడిగడప ఆంజనేయరాజు, పంచాయతీ వార్డు మెంబర్లు రాచూరి మదన్, మలిశెట్టి కేసు బాబు, పులపల్లి రవికుమార్, సూది కొండల శివాజీ గణేష్, బుసి త్రిమూర్తులు, గోలిశెట్టి ప్రసాద్, ముప్పిడి చిన్నబాబు, మడుతూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో :మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా ఏలూరులోని స్థానిక జిల్లా పరిషత్తుల దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే , సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరఫున, వివిధ బీసీ కుల సంఘాల తరపున పూలమాలలు వేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్వీఆర్ విఠల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పామర్తి ఏసు రాజు, బీసీ కులాల జేఏసీ చైర్మన్ డాక్టర్ లంక వెంకటేశ్వరరావు, టీచర్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, షేక్ ఖాన్సీరామ్,లక్కోజు గోపాలచారి, ఎంవి సుబ్బారావు ,అయినాల శ్రీనివాసరావు, రామ సూరి, గోరింకల అనిల్, అజయ్ బాబు, సర్వేశ్వరరావు, వీరవల్లి విజయకుమార్, ఇల్లా శ్రీనివాసరావు, వివిధ బీసీ కులాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆకివీడులో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. మంగళవారం చెరుకుమిల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన చెరుకుమిల్లి సర్పంచ్ ప్రకాష్‌ను అభినందించారు. రానున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించాలని యువతని ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకివీడు నగర పంచాయతీ వైస్ చైర్మన్ వంగ జోష్నా, ఐ భీమవరం గ్రామ సర్పంచ్ గాలి సామ్రాజ్యం, కోన జోసెఫ్, సోడా దాసి గంగయ్య, గెల్సన్, సాంబ్రాలిన్, సందీప్, వార్డ్ నెంబర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: బానిసత్వం, కులాధిపత్యం, మనువాదం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కృష్ణ యూనివర్సిటీ, డాక్టర్ ఎంఆర్ అప్పారావు కాలేజ్ ఆఫ్ పి జి స్టడీస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. వెంకట్రాము అన్నారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకుని స్టడీ సెంటర్లో ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1,2 ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి వివక్షతను పారదోలిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఎస్ కే అన్వర్ భాష మాట్లాడుతూ రైతుకూలీ, బడుగు, బలహీన వర్గాల, శ్రామికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ప్రభాకర రావు, డాక్టర్ టి.నాగరాజు, డాక్టర్ చిలువూరు నాగేశ్వరరావు, డాక్టర్ వర్ధన్, డాక్టర్ శివపార్వతి, డాక్టర్ సుధాలక్ష్మి, డాక్టర్ శాస్త్రి, డాక్టర్ రాఘవ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ముసునూరులో: కుల వ్యవస్థ నిర్మూలనకు మహిళోద్ధరణకు విశేష కృషికి జ్యోతిరావ్ పూలే చేసిన సేవలు ఎనలేనవని సీల్యనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పల బాబురావు అన్నారు.మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పాఠశాలలో కుడా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపిడిఒ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ, తహశీల్దార్ దాసరి సుధ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ యం.కుటుంబరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు ప్రాథమిక పాఠశాల వద్ద జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అల్లు శ్రీను,ఉపాధ్యాయులు పి.శ్రీదేవి, రాణి విద్యార్థులు జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అల్లు శ్రీను మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే స్త్రీల చదువుకోసం కృషి చేసారు.బడుగు బలహీన వర్గాల కోసం స్కూల్ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి పాటుబడ్డారు.వితంతు పునర్వివాహానికి కృషి చేసారు.ఆయన భార్య సావిత్రి భాయ్ పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా విద్యాభివృద్ధికి కృషి చేసారు అని చెప్పారు.

గణపవరంలో: మహాత్మా జ్యోతిరావు పూలే అప్పట్లో మహిళ విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తిని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు వాసుబాబు అన్నారు. మంగళవారం పూలే 197 వ జయంతి సందర్భంగా గణపవరం మండలం పిప్పర గ్రామ సచివాలయం వద్ద మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు బాబు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, సమాజ శ్రేయస్సుకోసం, స్త్రీ విద్య అభివృద్ధి కోసం అహర్నిశలు తపించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర బేబీ, ఎంపీపీ దండు వెంకటరామరాజు, వైయస్సార్ మండల కన్వీనర్ దండు రాము, కాకర శ్యామ్ సుందర్, బుద్ధవరపు పుల్లయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కైకలూరులో : కైకలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జానీ ఆధ్వర్యంలోమహాత్మ జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా కైకలూరు పట్టణంలో కోరుకొల్లు సెంటర్లో అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు పి. త్రినాథ్‌రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పి.జె.ఎస్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం ఆలపాటి కళ్యాణమండపంలో : బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల సాధనకై పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆలపాటి కళ్యాణ మండపం వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాసరి శేషు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన బీసీల ఐక్య కార్యాచరణ సభకు హాజరైన చింతల వెంకటరమణ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. సమావేశంలో ముఖ్య నాయకులను కలవడం కలవడం జరిగిందని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఈమె వెంట బెల్లాన్ని శ్రీను, నల్లూరు గోపికృష్ణ పాల్గొన్నట్లు తెలిపారు.

కైకలూరు ఎల్ఐసి బ్రాంచిలో: పట్టణంలో ఎల్ఐసి బ్రాంచ్ లో ఎల్ఐసి ఓబీసీ ఎంప్లాయిస్ కన్వీనర్ వి.పద్మ కుమార్ , ఆధ్వర్యంలో 197వ ఆధునిక వైతాళికుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ రాష్ట్ర నాయకుడు లావేటి వీర శివాజీ, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ డి. కృష్ణకుమారి పాల్గొని శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులర్పించారు. శివాజీ మాట్లాడుతూ భారతదేశంలో భరతమాత ముద్దుబిడ్డల్లో జ్యోతిరావు పూలే ఒక విశిష్టమైనటువంటి మహర్షిగా జాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన ఆదర్శమైన వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ ఎంప్లాయిస్ నాయకులు పి సుబ్రహ్మణ్యం గిరిధర్ శివకుమార్ డి భాస్కరరావు ఎల్ఐసి ఏజెంటు, సిబ్బంది పాల్గొని జ్యోతిరావు పూలే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బార్ అసోసియేషన్ కార్యాలయంలో : మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని వారి అభ్యున్నతికి బీజం వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణ అన్నారు.కైకలూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, లింగ వివక్ష ఎదుర్కొంటున్న కాలంలో పూలే ముందడుగు వేసి మహిళలకు సమాన హక్కు పొందేందుకు పోరాడారన్నారు.పూలే ఆశయాలను కనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బందీల లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్ ఎస్ రాజు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి, సెక్రెటరీ కె రమాదేవి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ప్రతినిధి కె మురళి పవన్, ఏ జి పి లు వి శ్రీరామచంద్రమూర్తి, ఎం పాములు, ఏపీపీ రాధిక, సీనియర్ న్యాయవాదులు జి ఉదయ్ శంకర్, టి శ్రీనివాసరావు, ఎ వెంకట రమణ, ఎ రాంబాబు, పి పవన్ కాంత్, బి ఇందిర, కోటయ్య, విజయ్ కుమార్, ప్రసన్నకుమార్, జీ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణనను చేపట్టాలి

- మాజీ మంత్రి పితాని

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు, బీసీల ఆత్మీయ సదస్సును బీసీ సాధికార సమితి ఆధ్వర్యంలో అఖిల భారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ , టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, వివిధ రాష్ట్ర సంఘాల అధ్యక్షులు బీసీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలు జనాభాలో సగానికంటే ఎక్కువ ఉన్నారని కానీ కుల గణన మాత్రం చేపట్టలేదని 2021 జనాభా లెక్కలను కుల గణన ప్రకారం నిర్వహించాల న్నారు. జనాభా దామాషా ప్రకారం పెంచాలని బీసీలకు చట్టసభలలో ప్రత్యేకంగా రిజర్వేషన్లు చేయాలన్నారు. గౌతు శిరీష మాట్లాడుతూ బీసీలంతా సంఘటితమై ముందుకు సాగాల్సిన అవసరం ఉందని బీసీలు రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీలం వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సాధికార రాష్ట్ర కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, శ్రీశయనసాధికార రాష్ట్ర కన్వీనర్ పట్నాల వెంకటేష్ బాబు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరణం పెద్దిరాజు, అతిరాస రాష్ట్ర కన్వీనర్ శుక్ల బోయిన సత్యనారాయణ రాష్ట్ర ఎంబీసీ సాధికార కన్వీనర్ పెండ్ర రమేష్, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి కొండపల్లి రవి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు వివిధ కుల సంఘాల ప్రతినిధులు మండల అధ్యక్షులు సాయిల సత్యనారాయణ, నాయుడు రామకృష్ణ, సిరి బత్తిన కొండబాబు, చింతల వెంకటరమణ, చిట్రోజు తాతాజీ, ఆర్గనైజర్స్ కొంచాడ ప్రసాద్, కోనేటి చంటి, గడా సుబ్రహ్మణ్యం, పితాని నాగు, పండు యాదవ్, మన్యం దుర్గారావు, సాయి ఉదరసుబ్బారావు భారీ ఎత్తున బీసీలు పాల్గొన్నారు.



మహాసేన రాజేష్‌కు టీడీపీ ఘన స్వాగతం

విశాలాంధ్ర - పాలకొల్లు: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల గ్రామంలో సామాజిక చైతన్య పాదయాత్ర ప్రారంభోత్సవ సభ మంగళవారం జరిగింది. ఈసభకు మహాసేన రాజేష్ అతిధిగా హాజరయ్యారు. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ సరిపెళ్ల రాజేష్‌కు ఘన స్వాగతం పలికారు. కర్నేన గౌరు నాయుడు, పెచ్చెట్టి బాబు, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, జీవి, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, కడలి గోపాలరావు, పెచ్చెట్టి పెద్దిరాజు, పాముల రజిని, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, పీతల శ్రీను ఇంకా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



106 మందికి వైద్య పరీక్షలు, ఉచితంగా మందుల పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామంలో బిజెపి, యువమోర్చా ఆధ్వర్యంలో ఆయుష్ హాస్పిటల్ వారి సహకారంతో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తపన ఫౌండేషన్ చైర్మన్ తపన చౌదరి ప్రారంభించారు. శిబిరంలో 106 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి, ఆయుష్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సౌజన్య, డాక్టర్ శ్రీవిద్య, కృష్ణ ప్రసాద్ ,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభ రాణి, కాకిలేటి వెంకటేశ్వరరావు,గొల్లపూడి శివ దుర్గారావు, వంజరపు దుర్గారావు, కొప్పుల శ్రీనివాస, అడపా గణపతి, ప్రేమ సాయి,రవి, వెంకటేష్, మహిళా అత్తింటి నాగేశ్వరి,అరుణ కుమారి, కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, ఆయుష్ హాస్పటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారులు డాక్టర్ పులపర్తి సంతోష్ నాయుడు, డాక్టర్ పి. కిరణ్మయి ఆధ్వ ర్యంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపవరం మండలం అగ్రహార గోపవరం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య అధికారి ఐ. శ్రీనివాస్ వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 61మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారికి కళ్ళ జోళ్లు పడినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ పాతం శెట్టి పద్మావతి సి హెచ్ ఓ జె విల్సన్ బాబు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ యల్లే కమల, ఏఎన్ఎం, కె పుష్పవతి, ఆశ కార్యకర్తలు జి. స్రవంతి, సిహెచ్ సుజాత, హెల్త్ అసిస్టెంట్ యం.నల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



శ్రీచైతన్య జిల్లాస్థాయి అబాకస్, నారథాన్ పోటీలు

విశాలాంధ్ర-ఏలూరు: మంగళవారం శ్రీ చైతన్య ఏలూరు రీజియన్ 8 బ్రాంచీల్లో బ్రాంచ్ వైస్ విన్నర్స్ కు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం ఏలూరు రీజియన్ నందు 8 బ్రాంచ్ లలో గల 350 మంది విద్యార్థులకు అబాకస్, నారథాన్ 2.0 మూడు లెవెల్స్ గా పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఎ వి ఎస్ ఎన్ భాస్కర్ కుమార్ విచ్చేసి ఇటువంటి కార్యక్రమాలు ప్రైమరీ లెవెల్స్ నుండి నిర్వహించడం వలన వారికి పోటీ తత్వం, సృజనాత్మకత ఉన్నతమైన ఆలోచన శక్తి పెంపొందుతాయని కొనియాడారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాశీస్సులు తెలియ చేస్తూ బహుమతి ప్రధానం చేశారు. ఈ పోటీలకు శ్రీ చైతన్య ఆల్ ఇండియా ప్రైమరీ ఎకడమిక్ కోఆర్డినేటర్ పద్మ, శారద, అసోసియేట్ రిసోర్స్ పర్సన్స్ సత్యనారాయణ, మహేష్ ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. జోనల్ లెవెల్ పోటీలలో ఉత్తీర్ణత పొందిన వారికి బహుమతులు అందజేశారు.

జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శం

విశాలాంధ్ర - గోపాలపురం : అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు అన్నారు. మంగళవారం స్థానిక స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న జ్యోతిరావు పూలే, తాండ్రపాపారాయుడు విగ్రహాలకు తెదేపా శ్రేణులు పూలమాలలతో 197వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ ఆనాటి సమాజంలో నెలకొన్న పలు రుగ్మతలపై పూలే అలుపెరగని పోరాటం చేశాడన్నారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన జయంతి వేడుక కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శ జ్యేష్ట సతీష్ బాబు మాట్లాడుతూ విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానత్వం నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని సతీష్ బాబు అన్నారు. కుల, మత రహిత సమాజ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారన్నారు. బిజెపి నాయకులు కూడా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చదలవాడ ప్రసాద్, వడ్లమూడి రమేష్ బాబు, జ్యేష్ట శ్రీధర్, గన్నిన చిట్టిబాబు, ఆలపాటి దుర్గ భవాని నూతంగి దొరబాబు, భూరెడ్డి వాసు, తామ దుర్గారావు, అనంతరం బిజెపి నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కాకినాడలో : జనసేన పార్టీ పీఏసీ సభ్యులు కాకినాడ సిటీ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కాకినాడ నగర అధ్యక్షులు సంగిశెట్టి అశోక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. సంగిశెట్టి అశోక్ మాట్లాడుతూ వెనకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, సమాజంలో కుల పరమైన వివక్షలు, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు. మహాత్మా జ్యోతిరావు పూలే అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఓలేటి రాము, సెక్రటరీ పులుగు సుమంత్ సెక్రటరీ దారపు ప్రకాష్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ దారపు శిరీష, ఐటీ విభాగం ఆచూర్ వరప్రసాద్, కోనాడ సత్యనారాయణ, నాయకులు చిట్టూరి మౌనిక్, రామకృష్ణ, రమణ, భగవాన్, రవికుమార్, కార్తీక్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళపూడిలో : తాళ్లపూడి పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి డి.సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి పూలే ఎంతో పాటుపడ్డాడని తెలిపారు. పూలేను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవ చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, డిజిటల్ అసిస్టెంట్ రమేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ రేవతి, ఏఎన్ఎం స్వర్ణలత, పంచాయతీ సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో : ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతి వేడుకలను ముమ్మిడివరం మండల పార్టీ అధ్యక్షులు అర్థాన్ని శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి దాట్ల బుచ్చిబాబు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, నాగిడి నాగేశ్వరరావు, తాడి నరసింహారావు, చిక్కాల అంజిబాబు, నడింపల్లి శ్రీనురాజు, కుడుపూడి మల్లీశ్వరి, మెండి కమల, దంగేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేటలో : మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతి సందర్భంగా ఆయనను ఆదర్శవంతంగా తీసుకుని ఆయన ఆశయాలతో మనమంతా ముందుకు నడవాలని కోరారు. అనంతరం వక్కలంక బుల్లియ్య సమకూర్చిన దుప్పట్లను పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ, సీనియర్ నాయకులు చిన్నం బాల విజయరావు, నాగబత్తుల వెంకట సుబ్బారావు, బొంతు గంగాధర్‌రావు, రవణం రాము, కత్తుల బాబులు, నేదునూరి వెంకట రమణ, దొమ్మేటి శ్యామ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, నియోజవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో : జ్యోతిరావు పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ కార్యదర్శి బీమన సూరిబాబు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్టీసీ డిపో మేనేజర్ వి. సత్యనారాయణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కార్యదర్శి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన ముఖ్యంగా స్త్రీ విద్య అభివృద్ధికి తన భార్యతో కలిసి కృషి చేసిన ఆ మహనీయుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీ త్రిమూర్తులు, కే త్రిమూర్తులు, జీవి రామారావు, కెఆర్ బాబు, పిఎస్ రావు, కె ప్రవీణ్, గ్యారేజ్ సురేష్, కాశి, కెఎస్‌కె రావు, కేబికే రావు, ఐ శివ తదితరులు ఉన్నారు.

సీతానగరంలో : మహోన్నతులు మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఆధ్వర్యంలో సీతానగరం మదర్ థెరిస్సా సెంటర్లో జ్యోతిబా పులే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోత్న్న, ఎంపిడిఓ కె రమేష్ ఆధ్వర్యంలో పులే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ హరిబాబు, ద్వారంపూడి రామకృష్ణ, కోలా శీను, అధికారి శ్రీను, పడాల అబ్బాస్, బైరాజ్ మురళి రాజు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లిలో: సమాజంలో మార్పునకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే గోపాలపురం నియోజకవర్గ జనసేన నాయకులు దొడ్డి గార్ల సువర్ణ రాజు అన్నారు. దేవరపల్లి మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దేవరపల్లి లోని జనసేన పార్టీ స్తూపం వద్ద ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డి సువర్ణ రాజు జన సైనికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డి సువర్ణరాజు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అన్ని వర్గాల ప్రజలకు విద్య అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్ రావు, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కూచిపూడి సతీష్, తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు మేడి బోయిన గంగరాజు, జడ్పిటిసి పొట్టి స్వర్ణలత, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎన్. రాజేంద్ర బాబు, సొసైటీ అధ్యక్షులు కావాలా శ్రీనివాస్, కాండు రామకృష్ణ, మండల బీసీ సెల్ మహిళా అధ్యక్షురాలు కడలి హైమావతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సూర్యచంద్రులు ఉన్నంత కాలం చిరస్థాయిగా గుర్తుండి పోతారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే 196వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ బీసీ కులాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. దేశం కోసం సమాజ శ్రేయస్సు పరితపించిన వ్యక్తుల్లో పూలే ఒకరన్నారు. చరిత్ర పుటల్లో నిలిచిపోయే మహనీయుల్లో పూలే ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకుడు రెడ్డి రాధాకృష్ణ, కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, పోతంశెట్టి వరప్రసాద్, బొక్కా సరస్వతి, నీలం దుర్గమ్మ, మొండి భవాని, మారిశెట్టి సత్యనారాయణ, శెట్టి బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, పెంకే గంగాధర్, వీరమల్లు శ్రీనివాస్, కుక్కల రామారావు, పెంకే వెంకట్రావు, రెడ్డి రత్తయ్య, మీసాల రమణ, శీలామంతుల సత్యనారాయణ, చొల్లంగి గోవిందు, రామోజు కృష్ణ బీసీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో : బీసీలకు రాజ్యాధికారం దక్కినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయం నెరవేరినట్టవుతుందని ఎస్సీ, బీసీ సంఘాల నేతలు కోన సత్యనారాయణ, పిల్లి శ్రీనివాస్, దూలి జయరాజ్ మాదిగ, పంపన శ్రీనివాస్‌లు ఉద్ఘాటించారు. మంగళవారం మహనీయుడు జ్యోతిరావు పూలే 196వ జయంతిని జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మండపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బీసీ సంఘాల నాయకులు జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సొసైటీ ఛైర్మన్ కుక్కల రామారావు పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలువ పువ్వు సెంటర్ మెయిన్ రోడ్డు మీదుగా సూర్యమహల్ రాజారత్న జంక్షన్ నుండి పెద్ద కాలువ వంతెన వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహానికి వారంతా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ బీసీ సంఘాల నాయకులు కోన సత్యనారాయణ, పిల్లి శ్రీనివాస్, దూలి జయరాజు మాదిగలు మాట్లాడుతూ జ్యోతీరావు పూలే వంటి మహోన్నతమైన వ్యక్తి మన దేశంలో పుట్టడం బీసీలు అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బొక్కా సరస్వతి, నీలం దుర్గమ్మ, మొండి భవాని, మట్టపర్తి గోవిందరాజు, పంపన శ్రీనివాస్, కుక్కల రామారావు, పెంకే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో : నిడదవోలు పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పలు పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు పూలమాలలు వేసి 196వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిడదవోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నిడదవోలుకోర్టు సెంటర్ లో గల జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు,పట్టణ మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి,యలగాడ బాలరాజు,పట్టణ కౌన్సిలర్లు,సర్పంచ్లు, ఎంపీటీసీలు,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నిడదవోలు తెలుగు దేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు నిడదవోలు కోర్టు సెంటరులోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వెలగన సూర్యారావు, కొమ్మిన వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ కారింకి వెంకట నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేవీపీఎస్ ,పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే"జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ అణచివేతకు గురైన దళిత, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారిత కల్పనకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు రొంగల విశ్వేశ్వరరావు, జ్ఞాపకార్థం సతీమణి రొంగల సరోజిని 150 మంది విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మారిశెట్టి సత్యనారాయణ, గోపీ, గెడ్డం రవీంద్రబాబు, కవి మోహన్, డొంకా రమేష్, ప్రసన్న కృష్ణ, టి.నాని, షాహి వస్కా ప్రభాకరరావు,వినయ్, ముత్తయ్య,నాగేశ్వర రావు, సత్యనారాయణ, లెనిన్, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో : ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథకంలో భాగంగా మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి దీప్తి విద్యాసంస్థల కరస్పాండెంట్ డి. సత్యనారాయణ పూలమాల వేశారు. ఆయనతో పాటుగా విద్యార్థులు, అధ్యాపకులు చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలు, ఆశయాలను ప్రతీ విద్యార్థి కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రిన్సిపాల్ మోకా రంగారావు, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు వాసంశెట్టి నాగరాజు, పొన్నమండ సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రావులపాలెంలో : సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు, అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. పూలే 196వ జయంతి సందర్భంగా రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు గ్రామంలో ఆయన చిత్ర పటానికి జగ్గిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ వర్రే రేణుకాదేవి, వైసీపీ మండల కన్వీనర్ దొమ్మేటి అర్జునరావు, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, చిర్ల రామచంద్రారెడ్డి, కర్రి వీర్రెడ్డి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ప్రత్తిపాడు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గోంప శివకుమార్ యాదవ్ అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండలం సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నైదాన రఘు, మండల బీసీ నాయకులు బర్ల లోవరాజు, చిన్ని కృష్ణ, కోన గంగాధర్, శిరసాల సత్య, కుండల శ్రీను, సాన బోయిన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

రాజోలులో : రాజోలు నియోజకవర్గం వ్యాప్తంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా ఘనంగా నిర్వహించారు. మలికిపురం మండలంలోని స్థానిక అంబేద్కర్ పూలే భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో రాజోలు ఏరియా సీపీఐ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజోలు ఆర్టీసీ బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పూజ జయంతి వేడుకల్లో డిపో మేనేజర్ పాల్గొని పూల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తాటిపాక సెంటర్లో ఏ1 సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన జ్యోతీరావు గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారని ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి, టివి సురేంద్ర రెడ్డి, పంచాయితీ కార్యదర్శి. వై. విజయ్ కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రుడా కార్యాలయంలో : రుడా కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి రుడా సెక్రటరీ జి. శైలజవల్లి, రుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. శ్రావణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలె గారి కోసం మాట్లాడుతూ, సామజిక సమరసతను నెలకొల్పి దేశ చరిత్రలో మొట్ట మొదటగా మహాత్మ అని ప్రజలచే నీరాజనాలందుకున్న మహోన్నతుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుడా సెక్రటరీ జి. శైలజవల్లి, రుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. శ్రావణ్ కుమార్ మరియు రుడా ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ ధర్నా

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు మండల సిఐ టియు కార్యదర్శి జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యమం ఉధృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఔట్సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు పి. శివ ప్రసాద్‌రావు, ఎం శ్రీనివాస్, ఎన్. కుమార్, వి. వెంకటేశ్వర్లు, పి. సురేష్, జి. రమేష్, కే. బాలయోగి, సిహెచ్. వెంకటేశ్వరరావు, ఆర్. అరుణ తదితరులు పాల్గొన్నారు.